## రూ. 17,160 విలువైన మద్యం పట్టివేత

గిర్మాజీపేట, నవంబర్ 7 : గడువు తీరిన, ప్రభుత్వ అనుమతి లేని రూ. 17,160 విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుద్రాక్షిణి మెస్‌లో పనిచేసే బండి మల్లికార్జున్, రాస మల్ల పవన్ గడువు తీరిన మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకొని విచారణ కోసం ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సీఐ లవన్‌కుమార్, ఎస్సై నర్సింహారావు పాల్గొన్నారు.



మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

## ఏడుగురు వాహనదారులకు జరిమానా

సుబేదారి, నవంబర్ 7 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి కోర్టు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ జీ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 43 మందికి రూ.60,800 జరిమానా, ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించినట్లు సీఐ సీతారెడ్డి తెలిపారు.

# ‘హస్తం’లో ముసలం

- మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో అసంతృప్తి సెగలు
- టికెట్ ఆశించి భంగపడిన కాంగ్రెస్ నేతల్లో నైరాశ్యం
- రెండు నియోజకవర్గాల్లో రెబల్స్ బెడద
- భవిష్యత్ కార్యాచరణ కోసం నేడు నెహ్రూనాయక్ అనుచరులతో సమావేశం
- అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన వ్యవహారం.. బుజ్జగిస్తున్న నేతలు
- కలిసొస్తారా.. ‘చేయి’స్తారానని ఖరారైన అభ్యర్థుల్లో ఆందోళన
- ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్..

మహబూబాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి సెగలు తారస్థాయికి చేరాయి. రెబల్స్ బెడద ఆ పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. మహబూబాబాద్, డోర్నకల్ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నుంచి చాలామంది టికెట్లు ఆశించారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రధానంగా ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇందులో ప్రస్తుతం టికెట్ దక్కించుకున్న డాక్టర్ మురళీనాయక్, కేంద్ర సహాయక మాజీ మంత్రి బలరాంనాయక్, తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఉన్నారు. మహబూబాబాద్ టికెట్ డాక్టర్ మురళీనాయక్‌కు రావడంతో బలరాంనాయక్, బెల్లయ్యనాయక్ తమకు డోర్నకల్, ఇల్లెందు నియోజకవర్గాల నుంచి అవకాశం కల్పించాలని అధిష్ఠానానికి మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. సోమవారం రాత్రి కాంగ్రెస్ అధిష్ఠానం డోర్నకల్, ఇల్లెందు అసెంబ్లీ స్థానాలకు డాక్టర్ రాంచంద్రనాయక్, కోరం కనకయ్యను ఖరారు చేసింది. దీంతో ముందు నుంచి టికెట్ ఆశించినా దక్కకపోవడంతో బెల్లయ్యనాయక్, బలరాంనాయక్ ఇద్దరూ తీవ్ర మనస్థాపం చెందారు. బెల్లయ్యనాయక్ ఏకంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ‘నేను మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల కోసం అభ్యర్థన చేసినప్పటికీ ఎక్కడా నా విన్నపాన్ని మన్నించలేదు. నాకు ఏ కారణంతో సీటు ఇవ్వడం లేదో మీరు వివరణ ఇవ్వాలి. కొడంగల్ సీటు తనకు కేటాయించాలని కోరుతూ గాంధీభవన్ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతా’నని లేఖ రాశారు. కేంద్ర సహాయక మాజీ మంత్రి బలరాంనాయక్ తాను సీనియర్‌ను అయినా పట్టించుకోలేదని తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కొంతమంది కాంగ్రెస్ ముఖ్యనాయకులు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదనే సమాచారం. డోర్నకల్ నియోజకవర్గంలో ముందు నుంచి జాటోత్ రాంచంద్రునాయక్, మాలోత్ నెహ్రూనాయక్, భూపాల్‌నాయక్ టికెట్ కోసం పోటీపడ్డారు. చివరకు జాటోత్ రాంచంద్రునాయక్‌కు టికెట్ దక్కడంతో నెహ్రూనాయక్, భూపాల్ నాయక్ వర్గం తీవ్ర అసంతృప్తిలో ఉన్నది. బుధవారం కురవిలో తన అనుచరులతో కలిసి నెహ్రూనాయక్ సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించనున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో స్థానికుడికి కాకుండా పక్క జిల్లా నుంచి వలస వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2014లో టీడీపీ నుంచి పోటీచేసిన రాంచంద్రునాయక్, 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి రెండు మార్లు ఓడినా తిరిగి రాంచంద్రనాయక్‌కు టికెట్ ఇవ్వడంతో నెహ్రూనాయక్ తన ముఖ్య అనుచరుల వద్ద తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు రావడం, ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు అందుబాటులో ఉండని వ్యక్తికి టికెట్ ఇస్తే ప్రజలకు పార్టీ ఏమి సమాచారం ఇస్తుందని తన అనుచరుల వద్ద వాపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడద తయారైంది. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశించి భంగపడిన నాయకులకు ఫోన్ చేసి అధిష్ఠానం బుజ్జగిస్తున్నా నాయకులు వినడం లేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కాగా, ఈ నెల 9న మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి కేంద్ర సహాయక మాజీ మంత్రి బలరాంనాయక్ నామినేషన్ వేయనున్నట్లు సమాచారం.



మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను ఆశీర్వదిస్తున్న ఓటరు

# అభివృద్ధి చేశా..మళ్లీ ఆశీర్వదించండి

**మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

మహబూబాబాద్, నవంబర్ 7: మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, తనను మళ్లీ ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ ప్రజలను వేడుకున్నారు. మంగళవారం ఆయన చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలిసి మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 9, 10, 22, 23, 24, 25, 26వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టి బొట్టు పెట్టి ఆశీర్వదించారు. ఆయా వార్డుల్లో శంకర్ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే వెనుక ఏర్పడిన తెలంగాణ అభివృద్ధిలో మాత్రం ముందంజలో ఉందన్నారు. కనీస వసతులు లేక ఎన్నో రాష్ట్రాలు విలవిలలాడుతున్నాయని, అలాంటిది తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఓ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని సాధిస్తూ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్నేని వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, చిట్యాల జనార్దన్, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, అశోక్, 23 వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవీరఘు, 9వ వార్డు ఇన్‌చార్జి రాజునాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆవుల వెంకన్న, కర్పూరపు గోపి, శివకుమార్, మంగళంపల్లి రాజ్‌కుమార్, జన్ను మహేందర్, మార్నేని కిరణ్ పాల్గొన్నారు.

# ‘సీ విజిల్’ యాప్‌పై విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్, నవంబర్ 7 : ‘సీ విజిల్’ యాప్‌పై విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక అన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, డీజీపీ అంజనీకుమార్, లోకేశ్‌కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సీ విజిల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు వేగంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎపిక్ కార్డులు ఓటర్లకు అందిస్తున్నామన్నారు. హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసిన వారి వివరాలతో పర్యవేక్షణ చేపడతామన్నారు. 12 డీ ద్వారా రైల్వే, ఆర్టీసీ, బీఎస్ఎన్ఎల్, ఆర్టీ, ఇన్సూరెన్స్ సిబ్బందికి అందజేసిన దరఖాస్తులను వెంటనే తెప్పిస్తున్నామన్నారు. బ్యాలెట్ యూనిట్లను నామినేషన్ల వారీగా పరిశీలించి అదనపు బ్యాలెట్ యూనిట్ల కోసం నివేదిక సమర్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన ఈవీఎం యంత్రాలు సర్దుబాటు చేస్తామన్నారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందిస్తామని చెప్పారు. నవంబర్ 18న రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల తనిఖీల్లో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసేటప్పుడు ఈఎస్ఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లా లో నోడల్ అధికారిని నియమించి ప్రతి రోజూ ఓటర్ స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని చెప్పారు. గతంలో ఎక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధం గా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, PASTA CHINNA VENKAIAH, S/o. PASTAM EDUKONDALU, R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to PASTAM CHINNA VENKAIAH and solemnly declare. NTW-00

CHANGE OF NAME
★I, PASTA JYOTHI, W/o. PASTAM CHINNA VENKAIAH, R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to PASTAM JYOTHI and solemnly declare. NTW-00

CHANGE OF NAME
★I, THALLAPALLY JAYA RAMBABU (New Name), Previously called JAYARAMBABU TALLAPALLI (Old Name) and Residing at H.No. 3-9-620/1, Road No.1, Reddy Colony, Hanumakonda District, Telangana.State., India and Solemnly Declare. NTW-000

HMDA అప్రూవ్డ్ ప్లాటు



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

సేల్స్ రిప్రజెంటివ్స్ కావలెను
★శ్రీ కృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పని చేయుటకై కావలెను. నెలకి జీతం: 4000/- అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వండం జరుగుతుంది. సెల్: 9000967965. NTW-00

WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

DISTRIBUTORS WANTED
★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844. NT-320905

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565